## 362వ అధ్యాయం

## ٣٦٢ - بَابُ التَّغْلِيظِ فِي تَحْرِيمِ السِّحْرِ

## చేతబడి చేయటం, నేర్చుకోవటం కఠినంగా నిషేధించబడింది

قَالَ اللهُ تَعَالَى: ﴿وَمَا كَفَرَ سُلَيْمَٰنُ وَلَٰكِنَّ ٱلشَّيَٰطِينَ كَفَرُواْ يُعَلِّمُونَ ٱلنَّاسَ ٱلسِّحْرَ﴾ الآية [البقرة: ١٠٢].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెల విచ్చాడు:

"వాస్తవంగా సులైమాను ఎన్నడూ అవిశ్వాసానికి ఒడిగట్టలేదు. అసలు అవిశ్వాసానికి పాల్పడింది ప్రజలకు చేతబడిని బోధించే షైతానులే." (బఖర:102)

١٧٩٥ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «اجْتَنِبُوا السَّبْعَ الْمُوبِقَاتِ» قَالُوا: يَا رَسُولَ اللهِ! وَمَا هُنَّ؟ قَالَ: «الشِّرْكُ بِاللهِ، وَالسِّحْرُ، وَقَتْلُ النَّفْسِ الَّتِي حَرَّمَ اللهُ إِلَّا بِالْحَقِّ، وَأَكْلُ الرِّبَا، وَأَكْلُ مَالِ الْيَتِيمِ، وَالتَّوَلِّي يَوْمَ الزَّحْفِ، وَقَذْفُ الْمُحْصَنَاتِ الْمُؤْمِنَاتِ الْغَافِلَاتِ» متفقٌ عليه.

1795. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) "ప్రాణాంతకమైన ఏడు విషయాలకు దూరంగా ఉండండి" అని బోధించారు. దానికి సహచరులు, "దైవ ప్రవక్తా! ఏమిటవి?" అని అడిగారు. అందుకాయన ఇలా వివరించారు: "దైవత్వంలో అల్లాహ్‌కు ఇతరుల భాగస్వామ్యం అంటగట్టటం, చేతబడి చేయటం, దేవుడు నిషిద్ధం చేసిన ప్రాణిని అన్యాయంగా చంపటం, వడ్డీ తినటం, అనాథుని సొమ్ము తినేయటం, దైవవిరోధులతో యుద్ధం జరిగినప్పుడు వెన్నుచూపి పారిపోవటం,

అమాయకులు, సౌశీల్యవతులు అయిన విశ్వాస స్త్రీల మీద అభాండాలు వేయటం.”

(బుఖారీ-ముస్లిం)

## ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకుముందు “తహ్రీము అమ్‌వాలిల్ యతీమి” అన్న అధ్యాయంలో కూడా వచ్చింది. పైన పేర్కొనబడిన పనులన్నీ నిషిద్ధమైన పనులు. వాటిలోనే చేతబడి నేర్చుకోవటం, నేర్పించటం కూడా ఉన్నాయి. వాటిని రుజువు చేయటానికే గ్రంథకర్త ఈ హదీసును ఇక్కడ ప్రస్తావించారు.